# విధి నిర్వహణలో గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

- సీఆర్పీ ప్రయత్నించినా ఫలితం శూన్యం
- సీఎం ఎస్కార్ట్‌గా విధుల్లోకి..

( ఎన్టీఆర్, ప్రభ న్యూస్ బ్యూరో )

ముఖ్యమంత్రి బందోబస్తు విధుల కోసం వచ్చిన ఒక కానిస్టేబుల్ గుండెపోటుతో మరణించారు. సీఎం ఎస్కార్ట్ వాహనంలో విధులు నిర్వహించడానికి వచ్చిన ఒక ఏఆర్ కానిస్టేబుల్ గుండెపోటుతో మరణించాడు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన కోసం వస్తున్న సీఎం చంద్రబాబు విధి నిర్వహణ కోసం వచ్చిన ఏ ఆర్ కానిస్టేబుల్ చంద్ర నాయక్ (పి సి 3570) గుండె పోటుతో మరణించాడు. విజయవాడ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విధినిర్వహణలో ఉండగా గుండెపోటు రావడంతో తక్షణమే స్పందించిన తోటి సిబ్బంది ఆంధ్ర హాస్పిటల్ కు వైద్య చికిత్స కోసం తరలించారు. సీఆర్పి చేసిన ప్రయోజనం లేకపోవడం తో అప్పటికే మృతి చెందినట్లుగా ఆంధ్ర హాస్పటల్ వైద్యులు ధ్రువీకరించారు. సీఎం కాన్వాయ్ ఎస్కార్ట్ వాహనంలో డ్యూటీ నిమిత్తం వచ్చి, తమ సహచరుడు మృతి చెందడం బాధాకరంగా ఉందని తోటి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విధి నిర్వహణలో చనిపోయిన ఎ.ఆర్. కానిస్టేబుల్ చంద్ర నాయక్ మృతదేహాన్ని హాస్పిటల్ లో హోం మినిస్టర్ వి.అనిత, పోలీస్ కమిషనర్ యస్.వి. రాజశేఖర బాబు సందర్శించారు. ముఖ్యమంత్రి తో మాట్లాడి ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులను వెంటనే అతని కుటుంబానికి అందేలా చూస్తామని, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



కానిస్టేబుల్ చంద్రనాయక్ మృత దేహాన్ని సందర్శించిన హెూంమంత్రి వంగలపూడి అనిత, సీపీ రాజశేఖర్‌బాబు ఉన్నారు (ఇన్‌సెట్‌లో) చంద్ర నాయక్

# ఎస్‌ఆర్ కళాశాల బస్సులో మంటలు

- పూర్తిగా దగ్ధమైన బస్సు
- విద్యార్థులను దింపి వస్తుండగా ప్రమాదం
- తప్పిన ప్రాణాపాయం... ఊపిరి పీల్చుకున్న జనం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్): మండల పరిధిలోని కొటికలపూడి - కేతనకొండ రోడ్డులో వంతెనపై ఎస్ఆర్ కళాశాల బస్సు శుక్రవారం రాత్రి ప్రమాదానికి గురైంది. కళాశాల విద్యార్థులను కొటికలపూడిలో దింపి కేతనకొండ వస్తుండగా బస్సులో పొగలు వచ్చి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. ఇటీవల వచ్చిన వరదల్లో బస్సు మునిగి మరమ్మతులకు గురైంది. బస్సుకు మరమ్మతులు చేసి శుక్రవారం బయటకు తీసుకువచ్చారు. సాయంత్రం విద్యార్థులను దింపి వస్తుండగా ఇంజన్ లో పొగలు వచ్చి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. డ్రైవర్ దిగి ప్రాణాలు దక్కించుకున్నాడు. బస్సు మొత్తం దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులు ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# 'తూనికుంట్ల' సేవలు అభినందనీయం



డాక్టరేట్ పత్రాలు అందుకుంటున్న తూనికుంట్ల శ్రీనివాసు

విజయవాడ, సెప్టెంబర్ 13(ప్రభ న్యూస్) : విభిన్న రంగాల్లో కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. అమెరికాలోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ అమెరికా నుంచి డాక్టరేట్‌ను అందుకున్న తూనికుంట్ల శ్రీనివాసుకు ఆ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పత్రాలు శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటర్స్ ఆధ్వర్యంలో తూనికుంట్ల శ్రీనివాసు అభినందన కార్యక్రమాన్ని హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి విజయబాబు, కేబీఎన్ షైన్ డైరెక్టర్ టీ నరేంద్రకుమార్, కళాశాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసరావు తదితరులు తూనికుంట్ల శ్రీనివాసరావును అభినందించారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యా, సామాజిక, ఆధ్యాత్మిక, వ్యాపార రంగాల్లో తూనికుంట్ల శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అపూర్వమని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520008.

### సంక్షిప్త డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత/హామీదారు పేరు మరియు చిరునామా: (1) శ్రీ యార్లగడ్డ గణపతి రావు, తండ్రి: జలంధర్‌రావు, హెచ్.నెం.10-43, మెయిన్ రోడ్డు, మోపిదేవి గ్రామం & మండలం, కృష్ణాజిల్లా-521125 (ఋణగ్రహీత). (2) శ్రీ చెన్ను వాల్మీకి, తండ్రి: బసవయ్య, డి.నెం. 2-45, పులిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలం, కృష్ణా జిలా-521121 (హామీదారు).

(II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం & చెల్లించవలసిన బకాయి మొత్తము: టర్మ్ లోన్ అకౌంట్ నెం. 96009633486 క్రింద తేది 28-08-2024 నాటికి చెల్లించలిసిన బకాయి రూ.5,11,619/- (అక్షరాల ఐదు లక్షల పదకొండు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయలు) + తదుపరి వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మొ॥.

(III) డిమాండ్ నోటీసు తేది: 28-08-2024 (IV) ఎన్.పి.ఎ. తేది: 01-03-2024

(V) స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, అవనిగడ్డ ఎస్.ఆర్.ఒ., అవనిగడ్డ మండలం, పుల్లిగడ్డ గ్రామం, ఆర్.ఎస్. నెం.130/5, డోర్ నెం.1-76 కలిగిన 94 ½ చ॥గ॥ విస్తీర్ణంలోని ఆర్.సి.సి. దాబా ఇల్లు. హద్దులు: తూర్పు: 9 అ॥ వెడల్పు ఉమ్మడి బాట - 24 అ॥, దక్షిణం: 5 అ॥ వెడల్పు ఉమ్మడి బాట - 34 అ॥, పడమర: చెన్ను నాగరాజు స్థలము - 24 అ॥, ఉత్తరం: చెన్ను రమేష్ స్థలము-35 అ॥. రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4699/2006, తేది: 22-12-2006.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు/హామీదారులు కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, మోపిదేవి బ్రాంచ్, కృష్ణా జిల్లా నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు మీకు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున/సక్రమమైన ఎకనాలెడ్జ్‌మెంట్ లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం నందలి సెక్షన్ 13(4) ప్రకారం బ్యాంక్ బకాయిలను రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

ఈ నోటీసులో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను సర్ఫేసి సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం లేదా లీజు ద్వారా బదిలీ చేయరాదని మీరు గమనించగలరు. ఒకవేళ చేసినట్లయితే సదరు చట్టం నందలి సెక్షన్ 29 ప్రకారం మీరు శిక్షార్హులు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

తేది: 28-08-2024,
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్



## కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520008.

### సంక్షిప్త డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత/హామీదారు పేరు మరియు చిరునామా: (1) శ్రీ సువర్ణగంటి గంగాధరరావు, తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం.1-13, తాడంకి, కృష్ణా జిల్లా, ఎ.పి.-521256. (2) M/s శ్రీ శ్రీనివాస పెస్టిసైడ్స్ & ఫెర్టిలైజర్స్, 1-75, మంటాడ, పమిడిముక్కల మండలం, కృష్ణా జిల్లా-521256. (3) శ్రీ రాజులపాటి వీర రాఘవులు, తండ్రి: ఆర్. సుబ్బారావు, డి.నెం. 1-65-1, కురుమద్దాలి, పామర్రు మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి.-521256.

(II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం & చెల్లించవలసిన బకాయి మొత్తము: టర్మ్ లోన్ అకౌంట్ నెం. 96008811474 - 4.50L క్రింద తేది 29-08-2024 నాటికి చెల్లించలిసిన బకాయి రూ.3,14,632/- (అక్షరాల మూడు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయలు) + తదుపరి వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు,ఛార్జీలు మొ॥.

(III) డిమాండ్ నోటీసు తేది: 29-08-2024 (IV) ఎన్.పి.ఎ. తేది: 30/06/2024

(V) స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, పామర్రు మండలం, కురుమద్దాలి గ్రామం, బ్లాక్ నెం.1, సమీప డోర్ నెం. 1-84, ఆర్.ఎస్. నెం.29/4 లోని 200.00 చ॥గ॥ రెసిడెన్షియల్ స్థలము & అందులోని ACC షీట్ షెడ్. హద్దులు: తూర్పు: రాజులపాటి నీలాద్రి మరియు ఇతరుల స్థలము – 56.3 అ॥, దక్షిణం: రాజులపాటి వెంకటేశ్వరరావు స్థలము – 33.3 అ॥, పడమర: అరిపల్లి వెంకటస్వామి స్థలము – 55.5 అ॥, ఉత్తరం: పుల్లేరు కట్ట – 31.3 అ॥.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు/హామీదారులు కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, ఉయ్యూరు బ్రాంచ్, కృష్ణా జిల్లా నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు మీకు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున/సక్రమమైన ఎకనాలెడ్జ్‌మెంట్ లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం నందలి సెక్షన్ 13(4) ప్రకారం బ్యాంక్ బకాయిలను రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

ఈ నోటీసులో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను సర్ఫేసి సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం లేదా లీజు ద్వారా బదిలీ చేయరాదని మీరు గమనించగలరు. ఒకవేళ చేసినట్లయితే సదరు చట్టం నందలి సెక్షన్ 29 ప్రకారం మీరు శిక్షార్హులు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

తేది: 29-08-2024
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్



## కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520008.

### సంక్షిప్త డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీ మొవ్వ వెంకటేశ్వర్లు, తండ్రి: పాపారావు, డి.నెం.2-75-8, చాకలి బజార్, అప్పికట్ల, గుంటూరు జిల్లా-522310.

హామీదారులు: (1) శ్రీ మొహమ్మద్ ఇబ్రహీం బేగం, తండ్రి: ఎండి. రహ్మద్ బేగ్, డి.నెం. 22-106, 7వ లైన్, భగత్ సంగ్ నగర్, యనమలకుదురు, విజయవాడ-520007. 2) శ్రీమతి మొవ్వ కృష్ణకుమారి, భర్త: లేటు పాపారావు, డి.నెం. 2-75-8, చాకలి బజార్, అప్పికట్ల, గుంటూరు జిల్లా-522310. 3) శ్రీ గాదె నరసరెడ్డి, తండ్రి: గాదె లక్ష్మారెడి, ఫ్లాట్ నెం. 501, పి.నెం. 242,243, వినూతన్స్ జికొమా రెసిడెన్సీ, 6వ ఫేస్, కె.పి.హెచ్.బి. కాలనీ, కూకట్‌పల్లి-500072, హైదరాబాద్, తెలంగాణ.

(II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం & చెల్లించవలసిన బకాయి మొత్తము: టర్మ్ లోన్ అకౌంట్ నెం. 96009849010 క్రింద తేది 30-07-2024 నాటికి చెల్లించలిసిన బకాయి రూ.32,83,677/- (అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల డబ్బై ఏడు రూపాయలు) + తదుపరి వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు,ఛార్జీలు మొ॥.

(III) డిమాండ్ నోటీసు తేది: 30-07-2024 (IV) ఎన్.పి.ఎ. తేది: 30-07-2024

(V) స్థిరాస్తి వివరములు:

1) షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, కాజా పంచాయితీ మరియు గ్రామం. డి.నెం. 377/2, మొత్తం 3132.15 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 34.00 చ॥గ॥. షెడ్యూలు-బి: షెడ్యూలు-ఎ నందు అమరావతి టెక్నోటవర్ అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1348 చ॥అ॥ (928 చ॥అ॥ ప్లింత్ + 420 చ॥అ॥ ఉమ్మడి ఏరియా) కలిగిన పోర్షన్ నెం.7, పార్కింగ్ ఏరియా 40 చ॥అ॥ మరియు ఉమ్మడి సౌకర్యాలు మరియు పార్కింగ్, నీరు, డ్రైనేజి, దారి మరియు మెట్లు మొ॥ వాటితో సహా యావత్తు. హద్దులు: తూర్పు: పోర్షన్ నెం-8, దక్షిణం: శూన్యాకాశం, పడమర: పోర్షన్ నెం.6, ఉత్తరం: బాల్కనీ.

2) గుంటూరు జిల్లా, బాపట్ల సబ్ రిజిస్ట్రార్, అప్పికట్ల మైనర్ పంచాయితీ మరియు గ్రామం. డి.నెం.61/1ఎ, అసెస్‌మెంట్ నెం. 18 కలిగిన 145.20 చ॥గ॥ విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఇల్లు. హద్దులు: తూర్పు: బజారు, దక్షిణం: కుర్ర సుబ్బారావు, పడమర: తురకపల్లి హరిబాబు స్థలము, ఉత్తరం: తురకపల్లి హరిబాబు స్థలము.

3) గుంటూరు జిల్లా, బాపట్ల, సబ్ రిజిస్ట్రార్, అప్పికట్ల మైనర్ పంచాయితీ మరియు గ్రామం. డి.నెం.61/1ఎ, అసెస్‌మెంట్ నెం. 198 కలిగిన 432.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఇల్లు. హద్దులు: తూర్పు: గల్లీ, దక్షిణం: మన్నె రామకృష్ణయ్య స్థలము, పడమర: పంచాయితీ బజారు, ఉత్తరం: పంచాయితీ బజారు.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు/హామీదారులు కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, కానూరు బ్రాంచ్, ఎన్.టి.ఆర్. జిల్లా నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు మీకు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున/సక్రమమైన ఎకనాలెడ్జ్‌మెంట్ లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం నందలి సెక్షన్ 13(4) ప్రకారం బ్యాంక్ బకాయిలను రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

ఈ నోటీసులో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను సర్ఫేసి సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం లేదా లీజు ద్వారా బదిలీ చేయరాదని మీరు గమనించగలరు. ఒకవేళ చేసినట్లయితే సదరు చట్టం నందలి సెక్షన్ 29 ప్రకారం మీరు శిక్షార్హులు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

తేది: 30-07-2024
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్



## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

### వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 25.09.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511323 | యేశేశ్వరపు ఎన్.రాజు | తండ్రి కీ॥శే॥ వై.వి.ఇ.మిత్ర | 40 26 8 1 యేశేశ్వరపు, మైత్రేయ వీధి, శ్రీరాంనగర్, లబ్బీపేట, విజయవాడ (అర్బన్) కృష్ణా ఆంధ్రప్రదేశ్ 520010 | 01/05/2024 | 1447736.00 |

వేలం తేది : 25.09.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్